Regd. No. H/NL 18

ఏడుప్రతి 50 పైసలు

శుక్రవారం 17-3-1978

పదికాలాలపాటు పదిలపరచుకునేందుకు
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఈ యంత్రంతో కాపీ చేయబడిన
పత్రాలకు
అటెస్టేషన్ అవసరంలేదు.
ఫోన్ : 649
డి. సి. హరిబాబు
16/269, తొన్నలగడ్డవారి వీధి
నెల్లూరు 1.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 11




# మంత్రివర్గంలో శాఖలలో మార్పులు?

కొత్త మంత్రివర్గ రథం సాఫీగానే కదిలింది. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మంత్రివర్గ నిర్మాణంలోనే తన సహజ ధోరణి కనబర్చారు. రెండు మూడు దఫాలుగా మంత్రివర్గం ఏర్పరచడం జరుగుతుందని, మొదటిసారి క్యాబినెట్ మంత్రులు మాత్రమే నియమింపబడ్తారని,

**మా హైదరాబాదు విలేఖరి**

తర్వాత వాయిదాలో స్టేట్ మంత్రులు సరైన నియామకం జరుగుతుందని పరిశీలకులు ఊహించారు. కానీ అన్నీ ఊహాలా తల్లక్రిందులయ్యాయి, తారుమారయ్యాయి. ఒకేసారి 38 మంది సభ్యులతో మంత్రివర్గాన్ని నిర్మించి చెన్నారెడ్డి తన ప్రత్యేకత చాటుకున్నాడు.

మంత్రివర్గ నిర్మాణం జరిగిన వెంటనే అసంతృప్తుల అలకలు ఉండడం సహజం. ఈ మంత్రివర్గానికి అటువంటి అలకలు పెద్దగా లేవుకానీ, కొన్ని అసంతృప్తులు మాత్రం వినపడ్డాయి. ఆంధ్ర, తెలంగాణాలకు మంత్రివర్గంలో స్థానం నిష్పత్తిలో ఉంటుందని తొలుత ప్రకటించిన చెన్నారెడ్డిగారు తర్వాత ఆమాట నిలబెట్టుకోలేదని విమర్శవచ్చింది. మంత్రివర్గం మొత్తంమీద ఈ నిష్పత్తి ఉన్నా, క్యాబినెట్ మంత్రుల్లో లేదే-అని కొందరంటున్నారు. పైగా ముఖ్యమైన శాఖలు తెలంగాణా వారికే ఇచ్చారని, వారిలో కూడా పూర్వపు తెలంగాణా ప్రజాసమితికి చెందినవారికే కేటాయించారని కొందరి అసంతృప్తి. కులాలవారీగా చూస్తే రెడ్లకు ముఖ్యమైన శాఖలిచ్చారన్న ఆరోపణ కూడా ఉంది.

ఇవన్నీ చెన్నారెడ్డిగారికి తెలియక పోలేదు. మంత్రివర్గనిర్మాణంలో ఎన్నో ఇబ్బందులు సమస్యలు ఉంటాయి. ఏ లోటూలేకుండా, అందర్నీ సంతృప్తిపర్చడమన్నది ఎవరికీ తరమూ కాదు. ఐనా ప్రాంతీయభేదాలకు వాటికి సంబంధించిన అసంతృప్తి రావడం మంచిదికాదు.

ఈ సంగతి చెన్నారెడ్డిగారికి అనుభవ పూర్వకంగానే తెలుసు. ఈ అసంతృప్తులు, ఈ గుసగుసలు, ఈ విమర్శలు అన్నీ విన్న చెన్నారెడ్డిగారు వీటిని మొగ్గలోనే తుంచివెయ్యడానికి నిశ్చయించుకున్నారని ఆయన సన్నిహితులు చెప్తున్నారు. అందుకోసం త్వరలో మంత్రివర్గంలో కొన్ని మార్పులు చెయ్యబోతారని, శాఖలలో కూడా మార్పులు చేర్పులు ఉంటాయని అంటు

— కొరవ 6 వ పేజీలో



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎన్. జనార్దనరెడ్డి - చేయిస్తున్న గవర్నర్ శారదాముఖర్జీ

# రాజ్యసభ ఎన్నికలు-

- ఇందిరా కాంగ్రెసు అభ్యర్థిగా గూడూరు యువకుడు షేక్ గౌస్ మొహిద్దీన్
- ఈసారి జిల్లాకు ఒక్కస్థానమే!

రాజ్యసభ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయింపబడిన వారిలో మన గూడూరీయుడు షేక్ గౌస్ మొహిద్దీన్ ఒకరు. గౌస్ మొహిద్దీన్ యువకుడు, బి.ఎ. పట్టభద్రుడు, సాధారణ మధ్య తరగతి కుటుంబీకుడు. రాజకీయాలకు కొత్తవాడే ఐతే మెత్తనివాడు, సౌమ్యుడు, సంస్కారి. గూడూరులో 'నెల్లటూరుగౌస్' అని పదిమందికీ పరిచయం. అందరితో మంచిగా, స్నేహంగా, తలలో నాలుకగా ఉంటాడు.

ఈ అభ్యర్థిత్వం శ్రీ జనార్దనరెడ్డి నిర్ణయం. ఆయన రాజ్యసభ సభ్యత్వం ఈ నెలతో పూర్తవుతుంది; తర్వాత శాసన మండలికి ఎన్నికకాబోతున్నారు. ఆ ఖాళీని పూరించడంలో జనార్దనరెడ్డి అభిప్రాయం ప్రకారం గౌస్ మొహిద్దీన్‌కు అవకాశం ఇచ్చారు. అదృష్టమంటే ఇది. తనకు రాజ్యసభ అభ్యర్థిత్వం— అభ్యర్థిత్వమేమిటి? ఎన్నిక ఖాయం గనుక సభ్యత్వమేనన వచ్చు- వస్తుందని గౌస్ మొహిద్దీన్ కలలో కూడా అనుకొని వుండడు.

మొదట ఈ అభ్యర్థిత్వానికి లోగడ నెల్లూరులో డి.పి.ఆర్.ఒ.గా ఉండి ఇప్పుడు ఒంగోలులో ఉన్న తుమ్మూరు హరిజన యువకుడు పి. పెంచలయ్యను ప్రతిపాదించారు జనార్దనరెడ్డి. ఐతే మాజీ కేంద్ర మంత్రి, హరిజననాయకుడు బి.పి. మౌర్యకు స్థానం కల్పించవలసి రావడంతో, పెంచలయ్య అభ్యర్థిత్వం మూగిసిపోయింది. అప్పటికే పెంచలయ్య పేరు రెండుమూడుసార్లు రేడియోలుకూడా వినవచ్చింది. కాని పాపం అదృష్టం కలిసిరాలేదు. ముద్దకు నోటికి చాలాదూరం అంటారు కదా!

గౌస్ మొహిద్దీన్ అభ్యర్థిత్వం చివరి నిమిషంలో వచ్చినట్లుంది. మస్తాన ఒకు

-కొరవ 6 వ పేజీలో

సంతృప్తికి సౌహార్ద్ర ఆహ్వానానికి

## మురళీకృష్ణ డీలక్స్

( శాఖాహార భోజనశాల )

మద్రాసు బస్టాండు (ప్రకాశంపంతులు షాపింగ్ సెంటర్) నెల్లూరు-1.

ప్లేటు భోజనం రూ. 1-50 లు మాత్రమే

టెలిఫోన్స్: హోటల్: 2022 - ఇంటికి: 1761.

జి. గోపాలయ్య, ప్రొప్రయిటరు.

